BHARATH SAMACHAR DIGITAL

19, జూన్ 2026, శుక్రవారం భారత్ సమాచార్

మున్సిపల్ ఆధ్వర్యంలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: మెదక్ జిల్లా పురపాలక కమిషనర్ చెరుకు సాయికుమార్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి సంగారెడ్డి మెయిన్ రోడ్డు రుస్తుంపేట కమాన్ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెయిన్ రోడ్డు పరిసరాలలో గల చెత్తా చెదారంలను తొలగించారు. రోడ్ల పక్కన చెత్త, వ్యర్థములు వేస్తున్న పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్న షాపు యజమానులకు తాకిదులు ఇస్తూ.. జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెత్తను పురపాలక సంఘం ఆటోలు లేదా ట్రాక్టర్లలో మాత్రమే వేయాలని ఎట్టి పరిస్థితుల్లో రోడ్లపై జనావాస ప్రాంతాలలో వెయ్యరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వైట్ల మధుసూదన్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, వార్డు అధికారులు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar